**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

**తేది : జనవరి 2, 2016**
**విజయవాడ**

## నియోజకవర్గ అభివృద్ధి నిధుల కేటాయింపు ఎన్నికైన శాసనసభ్యుల ద్వారానే జరగాలి. జన్మభూమి కమిటీలు రద్దు చేయాలి. ఎన్నికైన స్థానిక అభ్యర్థులకే అధికారాలివ్వాలి.

అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధులను ఎన్నికైన ప్రతిపక్షపార్టీ శాసన సభ్యులను కాదని తెలుగుదేశం పార్టీ నాయకులకు కేటాయిస్తూ ప్రభుత్వం జి.వోలు జారీ చేసింది. ఈ అప్రజాస్వామిక చర్యలకు స్వస్తి చెప్పాలని, సంబంధిత జి.వోలను రద్దు చేయాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. నియోజకవర్గ ప్రత్యేక అభివృద్ధి నిధులను ఎన్నికైన శాసనసభ్యుల విజ్ఞప్తుల మేరకే కేటాయించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

జన్మభూమి కమిటీలను కూడా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయకులతో నింపుతూ ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది. ఇది అప్రజాస్వామికం. జన్మభూమి కమిటీల నియామకం పార్టీ ప్రయోజనాలకోసం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమే. తక్షణం వాటిని రద్దుచేసి స్థానిక సంస్థలకు ఎన్నికైన ప్రతినిధులతోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

ప్రజాస్వామ్యంలో ఒకసారి ఎన్నికైన తర్వాత అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నికైన ప్రతినిధుల ద్వారానే జరగాలి. అలా కాకుండా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు ఎన్నికైనచోట్ల కూడా తెలుగుదేశం పార్టీ నాయకులకు అధికారాలు కట్టబెట్టడం అప్రజాస్వామికం. ఇది ప్రజలను అవమానించడం. ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యంచేసి అధికార దుర్వినియోగానికి పాల్పడడం నియంతృత్వ పోకడలకు నిదర్శనం. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యతిరేక, నియంతృత్వ చర్యలకు స్వస్థి చెప్పాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

## అక్రమ అరెస్టులకు ఖండన

ముఖ్యమంత్రి పర్యటన నెపంతో ఈ రోజు ఉదయమే విజయనగరంలో 8మంది సిపిఐ(యం) నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టులను సిపిఐ(యం) రాష్ట్రకమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. అరెస్టు చేసినవారిని తక్షణం భేషరతుగా విడుదల చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

ముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన ఉందనే పేర సిపిఐ(యం), ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలను ముందుగానే అరెస్టులు చేయడం ఒక దినచర్యగా మారింది. ఇది ప్రతిపక్షపార్టీల నోరు నొక్కివేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఈ నియంతృత్వ చర్యలకు తక్షణం స్వస్థి చెప్పాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి